ప్రజాశక్తి

బుధవారం 9 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





అంబటి ఖశ్వికి ఎస్‌పి అభినందనలు

▶ 5లో

నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయంపై

పోలీసుల ప్రత్యేక డ్రైవ్

▶ 8లో

అమలు కానీ హామీలిచ్చి

ప్రజలను ముంచారు

వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి

5లో ▶

కార్మికులను

బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్

- ఆ 'కోడ్స్' రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్
- ఉద్యోగ, కార్మిక, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నేడు సార్వత్రిక సమ్మె



సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ప్రచారజాతా (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం రద్దు చేసింది. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ తెచ్చింది. వీటిని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తింపు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయరాదని, పెన్షన్, ఉపాధి భద్రత కల్పించాలని జులై 9న బుధవారం నాడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు, శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

సమ్మెను జయప్రదం చేసేందుకు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాకేంద్రం ఒంగోలుతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు, వ్యవసాయ కార్మిక, రైతు, విద్యార్థి, యువజన సంఘాల విశాల మద్దత్తు కూడగట్టేందుకు సమావేశాలు, సెమినార్లు, చర్చాఘోష్టి, ప్రచార జాతా, బైక్ ర్యాలీ, కరపత్రాల ప్రచారం, అధికారులతో రాయబారం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు.

లేబర్ కోడ్స్ ను ఎందుకు వ్యతిరేకించాలి?

దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు, ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉంది. ఇతర డిమాండ్లు ఉన్నా అన్నింటిలోనూ లేబర్ కోడ్లను అడ్డుకోవడం ప్రధాన అంశం. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసలుగా మారిపోతారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే సంఘం పెట్టుకునే హక్కు పోతుంది. గత 10 సంవత్సరాల నుంచే అనేక కార్మిక చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారు. చెన్నైలోని 'సామ్ సంగ్' కంపెనీలో కార్మికులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న యూనియన్ను రిజిస్టర్ చేయకుండా యాజమాన్యం, ప్రభుత్వం అడ్డుకోవడం దానిలో భాగమే.. లేబర్ కోడ్స్‌లో అత్యంత ప్రమాదకరమైంది సమ్మె హక్కును రద్దు చేయడం. కార్మికులు అన్ని సంస్థలలోనూ 14 రోజుల ముందే సమ్మె నోటీసులు ▶ 2లో



జేసీబీతో ఇళ్లను కూల్చేస్తున్న అధికారులు

'వక్ఫ్' భూముల్లో ఇళ్లు కూల్చివేత

- జేసీబీలకు అడ్డుపడిన మహిళలు
- పాదిరిలో ఉద్రిక్త వాతావరణం

3లో ▶

ప్రజలకు చేరువగా ఆర్టీసీ..

- కాలం చెల్లిన బస్సులకు స్వస్తి
- ప్రయాణీకుల భద్రతే ప్రభుత్వ లక్ష్యం
- అద్దంకి నుంచి మెట్రో నగరాలకు కొత్త సర్వీసులు
- రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి, మండిపల్లి



బస్సులో ప్రయాణిస్తున్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-అద్దంకి

సామాన్య ప్రజలకు ఆర్టీసీని దగ్గర చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాదరెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సు లను అందుబాటులోకి తీసుకువచ్చి నట్లు పేర్కొన్నారు. అద్దంకి నుంచి తిరుపతి కి ఒకటి, శ్రీశైలంకు రెండు ఎక్స్ ప్రెస్ సర్వీసులు, హైదరాబాద్‌కు రెండు సూపర్ లగ్జరీ సర్వీసులతో కలిపి ఐదు బస్సులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిపి మంత్రి గొట్టిపాటి మంగళవారం ప్రారంభించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అద్దం కికి 20 కొత్త బస్సులు కేటాయించి నట్లు తెలిపారు. ఇప్పటివరకు 7 బస్సులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మిగిలినవి త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. అద్దంకి బస్టాండ్ నూతన భవన నిర్మాణానికి రవాణా మంత్రి రాంప్రసాద రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అద్దంకి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లే సర్వీసులకు ఎసి బస్సులను కేటాయించాలని రవాణా మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రయా ణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 13 లక్షల కిలోమీటర్లకు పైబడి ▶ 2లో

అమృతమూర్తికి అశ్రునివాళి





అకుంఠిత దీక్ష, స్వయంకృషి, క్రమ శిక్షణ అపారమైన తెలివితేటలతో
మీరు మీ జీవితాన్ని తీర్చిదిద్దుకున్న తీరు మాకు స్ఫూర్తిదాయకం
మీరు మా నుండి భౌతికంగా దూరమైన మీ జ్ఞాపకాలు
మీరు నేర్పిన వ్యక్తిత్వం, ధైర్యం, ఆత్మవిశ్వాసం
మేము ఎన్నడూ వీడము.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ అశ్రునయనాలతో ....

కీ॥శే॥ కామని రామయ్య గారు
జననం : 01-07-1924 మరణం: 26-06-2025
డైరెక్టర్
ప్రగతి టొబాకో ట్రేడర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు

భార్య:- కామని శేషారత్నమ్మ
కుమారులు
కామని విజయ్‌కుమార్
(పెద్దబాబు)
కామని బాల మురళి మోహనకృష్ణ
(చిన్నబాబు)
మరియు
కుటుంబసభ్యులు

పెద్దకర్మ : 09-07-2025
బుధవారం

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలి. సమ్మె నోటీసు ఇవ్వగానే లేబర్ అధికారులు కన్సిలియేషన్ అడ్మిట్ చేస్తారు. అప్పటి నుంచి సమ్మె చేయడానికి లేదు. సమ్మె చేస్తే చట్ట వ్యతిరేక సమ్మె అవుతుంది. చట్ట వ్యతిరేక సమ్మె చేస్తే కార్మికులకు ఒకరోజు సమ్మెకు 8 రోజుల జీతం కోత విధిస్తారు. నాయకులను జైలులో పెట్టి నిర్బంధించవచ్చు. యూనియన్ రిజిస్ట్రేషన్, గుర్తింపు రెండూ రద్దు చేయవచ్చు. రూ.లక్షలు జరిమానా విధించవచ్చు. ఇప్పటివరకు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ చెల్లించని యజమాన్యాలకు జైలు శిక్ష ఉండటంతో దానికి భయపడి కట్టేవారు. బెయిల్ రావాలంటే కూడా 50 శాతం చెల్లించాలి. కానీ లేబర్ కోడ్స్‌లో యజమానులపై ఈ శిక్షలు ఎత్తివేశారు. ఇవే కాకుండా ఇతర కార్మిక చట్టాలు, క్రిమినల్ చట్టాల్లో ఉన్న 180 రకాలు శిక్షలు ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం 'జన విశ్వాస్' అనే చట్టం చేసింది. లేబర్ కోడ్స్ ద్వారా రాష్ట్రాలకు ఇష్టం వచ్చినట్లు మార్చే అధికారాలు వచ్చాయి. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ రాకుండానే చంద్రబాబునాయుడు ప్రభుత్వం స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తోంది. అనేక సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ప్రభుత్వాలు కనీస సమ్మెకు ఎంతో ప్రాధాన్యత ఉంది. వేతనాలు రూపాయి కూడా పెంచలేదు.

అందుకే సమ్మె

15వ కార్మిక మహాసభ సిఫార్సులు, 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. భారత కార్మిక మహాసభ సిఫార్సులకు అనుగుణంగా స్కీం వర్కర్లయిన అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, వి.ఓ.ఎ., యస్.యస్.ఎ వారిని వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలి. ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల ఆదాయం తీసుకువస్తున్న ఆక్వా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు చట్టాలు కనీస వేతనాలు అమలు కాకున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. చట్టం ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసే పని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తే వారికి పర్మినెంట్ కార్మికుల వేతనాలు, అలవెన్స్, బెనిఫిట్లు ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పింది. కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న లక్షలాదిమంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నాయకులు కోరుతున్నారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి బోర్డును నిర్వీర్యం చేస్తున్నారు. బిల్డింగ్ కార్మికులు సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలి. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన బిల్డింగ్ కార్మికుల సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలి. ముఠా, రవాణా, గిగ్, షాపింగ్ మాల్స్, హాస్పిటల్, ఫ్రూట్ వెండర్స్ కార్మికులకు కొత్తగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. ఈపిఎస్ కనీస పెన్షన్ రూ.9 వేలకి పెంచాలి. జిల్లాలో సంక్షోభంలో కూరుకుపోయిన గ్రానైట్, డిజైన్ స్లేట్ పరిశ్రమలకు రాయితీలు ఇవ్వాలి. కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలని ఉద్యోగ, కార్మికులు కోరుతున్నారు. ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ఉద్యోగులంతా పెద్దఎత్తున పాల్గొనాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి.ఐ.టి.యు) అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్ పిలుపునిచ్చారు.

అనారోగ్యంతో సర్పంచి మృతి

ప్రజాశక్తి - బేస్తవారిపేట



తాళ్ల అరుణ (ఫైల్)

బేస్తవారి పేట మండలం మదనపులల చెరువు గ్రామ సర్పంచి తాళ్ల అరుణ (41) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృ చెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మార్కాపురంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ చేయించు కున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అరుణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, పూనూరు భూపాల్ రెడ్డి, సర్పంచులు ఉన్నారు

ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-దర్శి

మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. ప్రశాంతిరెడ్డి పై ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని హితువు పలికారు.

ప్రజలకు చేరువగా ఆర్టీసీ.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రయాణించిన బస్సులను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేల కొత్త బస్సులకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు.

వ్యవస్థలన్నీ సర్వ నాశనం

గత ఐదేళ్లలో ఒక్క కొత్త బస్సు కొనుగోలు చేయని వైసిపి ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని మోసపూరిత మాటలతో ఉద్యోగుల ఓట్లు వేయించు కుందని విమర్శించారు. వైసిపి చర్యలతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఆర్టీసీతో పాటు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను వైసిపి నేతలు నాశనం చేశారని మండిపడ్డారు. సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు.

గాడిన పడుతున్న వ్యవస్థలు

తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎం చంద్రబాబు అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నారని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి చెప్పారు. ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బసు ప్రయాణ సేవలు అమలు చేస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి పల్లె బస్సుల నుంచి హైటెక్ బస్సుల వరకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అద్దంకి నుంచి మెట్రో నగరాలకు ఎసి బస్సులు అందుబాటులోకి తీసుకు వస్తే ప్రజలకు ఉపయోగమన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

సిఎం సహాయ నిధితో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాదరెడ్డి, ఎంపి టి కృష్ణ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. బాపట్ల ఆర్ అండ్ బీ అతిథి గృహంలో 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలను మంగళవారం అందజేశారు. మెప్మా మహిళలకు ట్యాబ్ లను అందజేశారు. కలెక్టర్ వెంకట మురళితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VIREPALLI SIVARAVAMMA (Old Name), W/o. VENKATACHARI, Resident of Kandukur Village, Kandukur Mandal, SPSR Nellore Dt, Andhra Pradesh have changed my name from VIREPALLI SIVARAVAMMA to VEEREPALLI SIVARAVAMMA as per affidavit dated 04-07-2023 before public Notary, Kandukur

బహిరంగ ప్రకటన

నా క్లయింటు **గుంటుపల్లి శ్రీనివాస్** గారి పేరున గల కొలిటెపాడు సబ్-రిజిస్ట్రారు వారి కార్యాలయము నందు రిజిస్టరు కాబడిన ద.నెం. 21/2008 మరియు 22/2008 ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ కాపీలు తీసుకొనుటకు చీరాల, కూరగాయల మార్కెట్ ఏరియాకు వచ్చి సదరు జిరాక్స్ కాపీలు తీసుకొనుటకు చూచుకొనగా కనబడలేదు. ఎవరికైనా సదరు దస్తావేజులు నెం. 21/2008 మరియు 22/2008 ఒరిజినల్ దస్తావేజులు దొరికినచో అందజేసిన యెడల తగిన పారితోషికము యివ్వబడును.

నాగండ్ల శ్రీనివాసరావు, అడ్వకేట్
పందిళ్ళపల్లి, వేటపాలెం (మం), సెల్: 9885652155

అప్పీలు నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

AS No : 111/2024

మద్దినేని వెంకటసుబ్బారావు ...అప్పీలెంట్ (వాది)

వర్సెస్

కొల్లి రాములు వగైరా ...రెస్పాండెంట్(ప్రతివాదులు)

To

R6) చెన్నుపాటి లీల
W/o వెంకట్రావు, డోర్ నెంబర్ 7-335(19)
1st లైన్, శివాజీ నగర్, మంగమూరు డొంక, ఒంగోలు,

యీ నంబరు అప్పీలెంట్ (వాది)మీ వగైరాల (ప్రతి వాదులు) పై అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో OS No : 71/2013రు దావాలో ఇవ్వబడిన తీర్పు పై యీకోర్టులో అప్పీలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది:05-08-2025కి వాయిదా వేసినారు వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయును లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మొలకలపల్లి అజయ్ బాబు
గుంటూరు రామమూర్తి
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9866896439

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : చీరాల వారి కోర్టులో

I.P. No. 20/24

Between :
Voleti Koti Surya Hari Prasada Rao .... Petitioner
Vs
Nerella Venkaiah gupta & others .... Respondents

To,

R3) నేరెళ్ళ అన్నపూర్ణ, భర్త: వేముల చక్రవర్తి, నివాసం : ప్లాటెనెం. ఎ211, లగ్జరీ అపార్ట్‌మెంట్స్, పానత్తూర్, బెంగుళూరు సిటీ.

R4) నేరెళ్ళ సుష్మా, భర్త: అమరా వెంకట సురేష్, నివాసం : రామకృష్ణాపురం, చీరాల మండలం.

R5) నేరెళ్ళ శ్వేత, భర్త: మద్దాల రుద్రయోగ నరసింహ గుప్తా, నివాసం: డోర్ నెం.2-9, ఎం.జి.హెచ్.కాలనీ, గాంధీనగర్ పంచాయితీ, చీరాల మండలం.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీపై మరియు ఇతరులపై పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు పలుమార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు తమరికి పేపరు ప్రకటన ద్వారా నోటీసు అందజేయవలెనని ఆర్డరు వేసి ది. 25-7-2025వ తేదీనకు వాయిదా వేసినారు. కావున మీరు పై తెలుపబడిన తేదీన అనగా ది. 25-7-2025న ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారియెదుట మీరు గానీ, మీ తరఫున న్యాయవాది గారు గానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు తమ పరోక్షమున విచారణ జరిపి తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 25-7-2025

ఇట్లు
పి.రఘురాం
న్యాయవాది,
బాపట్ల / చీరాల.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) చీరాల వారి కోర్టులో

O.S. No. 254/2024

బిట్వీన్ :
పాలపర్తి వెంకటేశ్వర్లు ....వాది
వర్సెస్
దేవరకొండ యానాదిరావు మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు :

D1) దేవరకొండ యానాదిరావు, తండ్రి వెంకటేశ్వర్లు
D2) దేవరకొండ సుకన్య, భర్త : లేట్ సురేష్
D3) దేవరకొండ సుధాకర్, తండ్రి : వెంకటేశ్వర్లు
D1 to D3 ప్రతివాదులు డోర్ నెం.2-2-4, అరికటూలపేట, ఆర్‌సిఎం చర్చి ప్రక్కన, దండుబాట రోడ్డు, చీరాల, చీరాల మండలం నివాసితులు

పై నెంబరు దావాలోని వాది ప్రతివాదులైన మీపై దావా వేసియున్నారు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు అందజేయమని ది. 24-7-2025నకు వాయిదా వేసినారు. సదరు వాయిదాతేదీన మీరుగానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు తమ పరోక్షమున విచారణ జరిపెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 24-7-2025

ఇట్లు
పి.రఘురాం
న్యాయవాది,
బాపట్ల / చీరాల.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P. No.13/2025

బిట్వీన్
1.షేక్ ఫిరాన్ బి ....పిటిషనర్
మరియు
Nil ....రెస్పాండెంట్స్

ఈ ప్రకటన ద్వారా సమస్త ప్రజలకు తెలియజేయడమైనది ఏమనగా, పిటిషనర్ అయిన షేక్ ఫిరాన్‌బీ, మదనూరు గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లాకు చెందినవారు. తన మృత సోదరుడు షేక్ ఖాసిం సాహెబ్ వారి పిల్లలు అయిన షేక్ సమీర్ (వయసు 16 సంవత్సరాలు) మరియు షేక్ సాయి దుర్గా (వయసు 12 సంవత్సరాలు)ల పట్ల గార్డియన్ షిప్ (రక్షక హక్కులు) పొందుటకు, గౌరవ జిల్లా న్యాయస్థానం ఒంగోలు సమక్షంలో Guardians and Wards Act సెక్షన్లు 7నుండి 10 వరకు ప్రకారం పిటిషన్ దాఖలు చేయబడినది. ఈ విషయమై ఎవరైనా వ్యక్తులు లేదా అధికార ప్రతినిధులు చట్టపరమైన అభ్యంతరాలు కలిగి ఉన్నచో, వారు గౌరవ న్యాయస్థానానికి 01-08-2025, ఉదయం 10:30 గంటలకు వ్యక్తులుగా గాని తమ లాయరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరాలను తెలియజేయవలెను. అద్యోతరంగా గౌరవ న్యాయస్థానం తగిన ఉత్తర్వులు ఇవ్వగలదు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చేబ్రోలు సృజన్‌రాజ్,
అడ్వకేట్,ఒంగోలు
సెల్.8886388777

(శ్రీయుత 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

ARB. E.P. No. 108/2024
ARB. No. C-HL/71/2023

M/s చోళమండలం ఇన్వెస్ట్మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, చెన్నై తరఫున పవర్ అఫ్ అటార్నీ హోల్డర్ / ఏరియా లీగల్ రికవరీ మేనేజర్ శ్రీ బీరం గంగాధరం ..... D.Hr.
Vs
పింజల నాగ శివ ప్రసాద్ మరియు ఇంకొకరు .....J.Drs.

To,

1వ J.DR) పింజల నాగ శివప్రసాద్
S/o వెంకట సుబ్బారావు
M.R.O. ఆఫీస్ వద్ద, రామన్నపేట గ్రామం
వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై తెల్పిన E.P. నందు శ్రీయుత కోర్టు వారు సి.పి.సి.లోని ఆర్డర్ 21 రూలు 54 క్రింద మీ నోటీసు నిమిత్తం తే. 18-07-2025 దీకి వాయిదా వేసినారు. కావున, సదరు తేదీన ఉదయం గం. 10.30ని.లకు పై తెల్పిన కోర్టు నందు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలియపరచవలసినది. లేనియెడల, శ్రీయుత కోర్టు వారు పై E.P.ని మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
పసుమర్తి శ్రీధర్ M.B.A., B.L.
ఇమ్మడిశెట్టి శివజ్యోతి M. A., LL.M.
న్యాయవాదులు
A-17, న్యాయవాది సదన్
జిల్లా కోర్టు ఆవరణ, ఒంగోలు.
Cell : 98850 96976.

గ్రామపంచాయతి కార్యాలయము వంకాయలపాడు
ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి. నెం: 5/2025 **టెండరు ప్రకటన** తేదీ :07-07-2025

ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామపంచాయతికి 2025-26 సంవత్సరం నకు అవసరమైన, పారిశుధ్య, PWS, విద్యుత్ , స్టేషనరీ సామాన్లు మరియు ఇతర సామాగ్రి సప్లైచేయుటకు మరియు తేది 01-07-25 నుండి తేది 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై టర్న్ కాక్ ఒక్కరు, స్వీపరు ఒక్కరు పని చేయుటకు తేది : 15-07-2025 మధ్యాహ్నం గం.12.00 లకు సీల్డు టెండర్లు ఈ క్రింది సంతకము దారు చేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం 12.30 ని.లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. నిర్ణీత ధరావత్తు చెల్లించి సదరు రశీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. మిగిలిన వివరములు ఈ కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం	టెండరు వివరము	ధరావత్తు
1	2025-26సం.నకు పారిశుధ్య సామాన్లు సప్లై చేయుట	రూ.500/-
2	2025-26సం.నకు PWS సామాన్లు సప్లై చేయుట	రూ.200/-
3	2025-26సం.నకు విద్యుత్ సామాన్లు సప్లై చేయుట	రూ.200/-
4	2025-26సం.నకు స్టేషనరీ సామాన్లు సప్లై చేయుట	రూ.200/-
5	తేది:01-07-2025 నుండి తేది నుండి 30-06-2026 తేదీ వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరు పని చేయుటకు	రూ.100/-
6	01-07-2025 తేదీ నుండి 30-06-2026 తేదీ వరకు స్వీపర్లుగా ఒక్కరుపనిచేయుటకు ఒకొక్కరికి టెండరు ధరావత్తు...	రూ.100/-

గమనిక : 1) ఏకారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శికి అధికారాము కలదు
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి బిల్లులు చెల్లించబడును.
3) సప్లై టెండరు దారుడు GST నెంబరు కలిగి యుండవలెను టెండరు షెడ్యూలుకు జతపరచవలెను.
4) టెండరు షెడ్యూలు ఒకటికి రూ 50/-లు చెల్లించవలెను.

ఇట్లు
సం // **చోడా సుధీర్ కుమార్**
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతి, వంకాయలపాడు

వక్ఫ్ భూముల్లో ఇళ్లు కూల్చివేత

జెసిబిలకు అడ్డుపడిన మహిళలు

పొదిలిలో ఉద్రిక్త వాతావరణం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోని వక్ఫ్ బోర్డు స్థలంలో ఆక్రమణలు అధికారులు భారీ బందోబస్తు మధ్య తొలగించారు. ఈ విషయంలో గత కొద్ది నెలలుగా తర్జనభర్జన పడిన అధికారులు ఎట్టకేలకు మంగళవారం చర్యలకు ఉపక్రమించారు. ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులు, తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వి.వేమన, జి.ప్రభాకర్ రెడ్డిలు అక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా మహిళలు అడుగడుగునా జెసిబిలకు అడ్డుపడ్డారు. మహిళా కానిస్టేబుల్‌తో వారిని పక్కకు తప్పిస్తూ రేకుల షెడ్లను కూల్చివేశారు. ఓ మహిళ చెంగుకు నిప్పంటించుకునే ప్రయత్నం చేయగా సిబ్బంది అడ్డుకొని ఆమెను పక్కకి తరలించారు. ఓ మహిళ పూరి పాకలో ఉన్న పాత దుస్తులకు నిప్పు పెట్టడంతో మంటలు చలరేగాయి. ఇలా తీవ్ర ఉద్రిక్తతలు, ఆవేశాల క్షణ క్షణం ఉత్కంఠ భరితంగా సాగిన ఆక్రమణ తొలగింపు ప్రక్రియ సాగింది. ఈ సందర్భంలో ఆక్రమణదారులకు, వక్ఫ్ బోర్డు సభ్యుల మధ్య తీవ్రమైన ఘర్షణ వాతావరణం ఏర్పడి గొడవలు జరిగాయి. కొందరు ఆక్రమణదారులు తమకు కోర్టు స్టే ఉందంటూ ఆర్డీవో, తహశీల్దార్‌లకు కొన్ని పత్రాలు చూపించారు. పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఇవి తాత్కాలిక స్టేలేనని వాటిని పరిగణలోకి తీసుకోలేమని చెప్పారు. కొద్దిరోజులు సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగించుకుంటామని అధికారులను పట్టుబట్టారు. అనంతరం కొన్ని ఆక్రమణలకు కోర్టు స్టే ఆర్డర్ ఉందని కారణంతో తొలగింపును తాత్కాలికంగా నిలిపివేశారు. కోర్టు పరిధిలో లేని మిగిలిన వారు కూడా రెండు మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించుకోవాలని రెవెన్యూ పోలీసులు హెచ్చరించారు.



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న మహిళలు

ఇంటి స్థలం మంజూరు చేస్తాం:తహశీల్దార్

తహశీల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని వారికి మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి ఇల్లు కట్టిస్తామని తెలిపారు. ఆక్రమణల తొలగింపు నిలిపివేయాలంటే కచ్చితంగా ఆధార్ కార్డులు ఇవ్వాల్సిందేనని అధికారులు చెప్పడంతో కొందరు ఆక్రమణదారులు, మహిళలు తమ ఆధార్ కార్డులు తీసుకొచ్చారు. వాటిని ఆన్లైన్లో పరిశీలించిన అధికారులు కొందరికి మద్రిపూడి మండలం గుండ్ల సముద్రం పరిధిలో పొలాలు, ఇల్లు ఉన్నట్లు గుర్తించారు. వక్ఫ్ బోర్డ్ భూముల్లో ఆక్రమణదారులందరూ ఎక్కువమంది పక్క మండలంలో అన్ని రకాల ఇల్లు వసతులు కలిగి ఉన్నట్లు కొంతమంది గుర్తించారు. మరికొందరు లేనివారికి ఇళ్ల స్థలం ఇచ్చేందుకు హామీ ఇచ్చారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మండల పరిధిలోని మార్కాపురం రైల్వే స్టేషన్‌ల రోడ్డులో జరిగింది. మార్కాపురం గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు తెలిపిన వివరాల ప్రకారం.. 50 సంవత్సరాలు పైబడిన వ్యక్తి మృతదేహం స్టేషన్ రడ్డులని ఫ్లైఓవర్ కింద గుర్తించినట్ల తెలిపారు. మూడు రోజులుగా ఎవరు ఏమిచ్చినా తీసుకవడం లేదని స్థానికులు తెలిపారు. సోమవారం అనారోగ్యముతో మృతి చెందినట్లు భావిస్తున్నారు. అతని వద్ద పెయిన్ కిల్లర్‌కు సంబంధించిన టాబ్లెట్లు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే వెంటనే మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబరు 9121102183లో సంప్రదించవలసిందిగా కోరారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

పజాశక్తి-పొదిలి

మండలంలోని గురవాయపాలెం గ్రామానికి చెందిన చింతం కొండయ్య యాదవ్ అలియాస్ ఆటో కొండలు(49) మంగళవారం పొదిలి పట్నంలో శివాలయం ఎదురుగా తన ఆటోలోనే గుండెపోటుతో మృతి చెందాడు. ఒక మంచం తయారు చేయించే పని మీద పొదిలికి వచ్చిన కొండలు శివాలయం సెంటర్లో ఒక కార్పెంటర్‌తో మాట్లాడి మరలా వస్తానని చెప్పి ఆటో తీసుకొని శివాలయం ఎదురుగా నిలిపి కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ నిద్రలోకి జారిపోయాడు. గంట తర్వాత స్థానికులు అతని నిద్ర లేపే ప్రయత్నం చేయగా ఇప్పటికే కొండలు మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయం స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొత్తపట్నం

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపట్నం మండల కేంద్రంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి ఎమ్మెల్యే కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద రైతుల ఆదాయం వృద్ధి చెందాలన్న లక్ష్యంతో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టినట్లు తెలిపారు. 25 వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి పేద రైతు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ మాట్లాడుతూ జిల్లాలోని 8 నియోజక వర్గాల్లో 750 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ రోజు కొత్తపట్నంలో హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈ పథకం కింద మామిడి, బత్తాయి, తైవాన్ జామ, నేరేడు, ఆపిల్ బేర్, చింత, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, మునగ, గులాబీ, మల్లె, జామ, దానిమ్మ, కొబ్బరి, సీతాఫలం, సపోటా, నిమ్మ తదితర పంటల సాగుకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. నేడు డ్రాగన్ ఫ్రూట్‌కు మంచి డిమాండ్ ఉన్నదన్నారు. రైతులు కోరుకున్న పండ్ల మొక్కలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యానవన పంటల సాగుకు ఉపాధి నిధులను మంజూరు చేయడం జరుగుతుందని, మొక్కల సంరక్షణ చాలా ముఖ్యమని, దీనికి గాను నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిపిఓ వెంకట నాయుడు, తహసీల్దార్ శాంతి, ఎంపిడిఓ శ్రీకష్ణ,



కొబ్బరి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దామచర్ల

కనిగిరి: కనిగిరి మండలం పోలవరంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ఎంపీడీవో ప్రభాకర్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల చేత పండ్ల తోటల మొక్కలను నాటించారు. ఆయన మాట్లాడుతూ పాండ తోటల పెంపకం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. రైతులు పండ్ల తోటల సాగు పై దృష్టి సారించాలని సూచించారు. పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి అంకమరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

మద్దిపాడు: పండ్ల తోటలు పెంపకంతో రైతులకు మరింత ఆదాయం చేకూరుతుందని ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నాగన్నపాలెం గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఓ రైతు పొలంలో డ్రాగన్ ఫ్రూట్ పండ్ల మొక్కలను నాటారు. ఉపాధి హామీ కింద పండ్ల తోటలో సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలను అందజేస్తుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు ఆ గ్రామ సర్పంచ్ కాకర్ల విజయ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసెఫ్, ఎంపీడీఓ జ్యోతి, ఏపీవో ధనుంజయ్, టిడిపి మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు కాకర్ల వాసు, బోడపాటి రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలిక అప్పగింత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

అదృశ్యమైన బాలికను గుర్తించి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసును పోలీసులు ఐదు గంటల్లో ఛేధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో 16 సంవత్సరాల బాలిక సోమవారం రాత్రి తన అమ్మ అరిచిందని అలిగి మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికినా ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ రజియా సుల్తానా సెంటర్‌లో ఉన్న సిసి కెమెరాల సహకారంతో బాలికను గుర్తించారు. ఒంగోలు రైల్వేస్టేషన్లో ఉన్న బాలికను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. కుమార్తెను తిరిగి క్షేమంగా తమ వద్దకు చేర్చిన పోలీసులకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఐ రజియా సుల్తానాను, సిబ్బందిని జిల్లా ఎస్పి దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని దాసరివారిపాలెంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ ఆర్ఫాన్స్, ఓల్డర్ అండ్ విడోస్ అధ్యక్షులు డి పౌలు ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 250 మందికి బిపి, షుగరు, బిఎంఐ, ఈసిజి పరీక్షలు, కంటి సంబంధ విజన్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. కొందరికి దీర్ఘ కాలిక వ్యాధులు గుర్తించి మెరుగైన వైద్యం కోసం ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేసారు. వైద్య నిపుణులు డాక్టర్ జయవర్ధన్, ఎండోక్రినాలోజిస్ట్, డయాబెటాలాజిస్ట్ డాక్టర్ ఎస్ రాధా, ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ మహేష్ వేమవరపు, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు వైద్యసేవలు అందించారు. ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఈహెచ్ఎస్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దాసరివారిపాలెం చర్చి పాస్టర్ డి అశోక్, డి పౌలు, ఉపాస్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బిఎన్ ఆనంద్ కుమార్, పిఆర్ఓ రాము పాల్గొన్నారు.

బీఎల్‌వోలు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-దొనకొండ

బీఎల్‌వోలు బాధ్యతగా పనిచేయాలని దర్శి నియోజకవర్గ ఈఆర్‌వో జాన్సన్ సూచించారు. స్థానిక విశ్వభారతి పాఠశాలలో మండలంలోని బీఎల్‌వోలకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు ఓటర్ల నమోదు, మరణించిన వారిని తొలగించటం, సవరణ లు ఏ సమయంలో ఎటువంటి దరఖాస్తులు పెట్టుకోవాలో అవగాహన కల్గి ఉండాలన్నారు. ట్రైనర్ రవిచంద్ర ఓరియంటేషన్ శిక్షణ అందించి పరీక్ష నిర్వహించారు. అనంతరం సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, మండలంలోని గ్రామాలకు చెందిన బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం : పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం అయ్యేవిధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంఇఓ ప్రసాద్‌రావు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు సమావేశం మంగళవారం జరిగింది. పాఠశాలలో మొక్కలు నాటేందుకు 2411 మొక్కలను ఆయన పంపిణీ చేశారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యుత్ శాఖ ఒంగోలు పర్యవేక్షక ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుమల్లి మండలంలో తనిఖీలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.హైమావతి, డిపిఈ కందుకూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.నాగేశ్వర రావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 11 మంది అధికారులు, 84 మంది సిబ్బంది, 31 బృందాలుగా ఏర్పడి సర్వీసులు తనిఖీ చేశారు. మీటరు ఉన్నపటికీ అక్రమముగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నలుగురి నుంచి రూ.30 వేలు అపరాధ రుసుం వసూలు చేశారు. అనుమతించిన కేటగిరీ కాక ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న 8 మందికి రూ.23 వేలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 294 మందికి రూ.7.97 లక్షలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.హైమావతి మాట్లాడుతూ విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. సాగర తీర ప్రాంతాలలోని మీటర్లకు ఉన్న సీలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున అప్పుడప్పుడు పరిశీలించుకోవాలన్నారు. విద్యుత్ చౌర్యం సామజిక నేరం అని విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812358, 9440812359 నెంబర్లకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు. సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ దాడులలో సింగరాయకొండ, డిఈఈ పి.యుగంధర్, విజిలెన్స్ డిఈఈ ఎ.శ్రీనివాసరావు, ఈఈ కె.వెంకటేశ్వర్లు, ఎఈ కె.కోటయ్య, ఎఈ కోటేశ్వరరావు ఆపరేషన్ ఆపరేషన్ ఎఈ జి.హర్దీష్ ఆపరేషన్ డిఈఈలు ఎఈఈలు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రకాశం స్మారక చిహ్నం నిర్మించాలి

ప్రజాశక్తి - అద్దంకి

నూతన రాజధాని అమరావతిలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాల నిర్మాణానికి సిఆర్డిఎ సమావేశంలో ప్రభుత్వం ప్రతిపాదించిన వార్తలు ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించాయని ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు అమరావతిలో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, యువజన, రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాదరెడ్డికి వినతిపత్రాలు అందజేశారు.



పుస్తకాలు అందజేస్తున్న బొలిశెట్టి శ్రీనివాసరావు

నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లి ప్రాథమిక పాఠశాల్లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు తల్లి చిట్టెమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీ మంగళవారం పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రచారక సంఘం ప్రెసిడెంట్ కొన్నెపాటి భాస్కరరావు, దాత బొలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి శివరామ ప్రసాద్, కాలేపల్లి శ్రీనివాసరావు, వంగర విజయలక్ష్మి, నీలా సుధారాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు

మాదకద్రవ్యాలతో అనర్థాలు తప్పవు

ప్రజాశక్తి - వేటపాలెం

మాదక ద్రవ్యాల బారినపడి జీవితాన్ని పాడు చేసుకోవద్దని చీరాల రూరల్ సిఐ పి శేషగిరిరావు సూచించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మాదక ద్రవ్యాలు పూర్తి స్థాయిలో నివారించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి, తండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లల నడవడిక గుర్తించాలని అన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు, చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ఉండవద్దని హితవు పలికారు. ఇప్పటికే అనేక మందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని అన్నారు. రీహెబిటేషన్ సెంటర్ చిన్నగంజంకు తరలించి సంపూర్ణ కౌన్సిలింగ్, అవసరమైన చికిత్స అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ పి జనార్దన్, ఆటో డ్రైవర్లు, కార్మికులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



బైకు ర్యాలిలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు



సమ్మె నోటీసు అందజేస్తున్న సిఐటియు నాయకులు అగస్టిన్

ప్రజాశక్తి - రేపల్లె

ఈనెల 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కార్మిక వ్యతిరే విధానాలను తిప్పి కొట్టాలని కార్మికులను కోరారు. సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్, నెహ్రూ బొమ్మ మీదగా అంకమ్మ చెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు పడమట బిక్షాలు, సిఐటియు, డివైఎఫ్ఐ, రైస్ మిల్ యూనియన్ నాయకులు కె ఆశీర్వాదం, వై నవీన్, వి వెంకటేశ్వరరావు, వి బుజ్జి, సుబ్బారావు పాల్గొన్నారు.

బాపట్ల : ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనేందుకు మండలంలోని నరసాయపాలెం, వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలు పిహెచ్‌సి వైద్యాధికారులకు సమ్మె నోటీసులు మంగళారం అందజేశారు.

అమృతలూరు : కార్మికవర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన జాతీయ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు బి అగస్టీన్ కోరారు. అమృతలూరులో పంచాయతీ కార్మికుల సమావేశం ఆయన మంగళవారం నిర్వహించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు అమలు చేయాలని అన్‌నారు. జిఒ 132, 142, 680 అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు రోజుకు 10గంటలు పని చేయాలని ఇటీవల మంత్రి వర్గం చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని, టెండర్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని కోరారు. కోర్టు తీర్పు అమలు చేయని అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె ప్రభాకర్, ఎస్‌కె బాజీ, వై సుకుమార్, పులివర్తి సరోజిని పాల్గొన్నారు.

కొల్లూరు : ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో పాల్గొనాలని ఆశాడే సందర్భంగా డాక్టర్ జ్యోతికి ఆశా కార్యకర్తల తరపున సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు సమ్మె నోటీసు మంగళవారం అందజేశారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పాల్గొనాలని కోరారు.



బాపట్లలో సమ్మె నోటీసు అందిస్తున్న ఆశా కార్యకర్తలు



సమ్మె నోటీసు అందజేస్తున్న సిపిఎం నాయకులు సుబ్బారావు

ఇంజినీరింగ్ కార్మికుల అర్ధనగ్న నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం అర్ధనగ్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శరత్ మాట్లాడుతూ గత 15రోజులుగా వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ కార్మికుల గోడు పట్టని రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 9న ఇంజనీరింగ్ కార్మికులు చలో విజయవాడకు తరలిరావాలని కోరారు. జూలై 14 నుండి మున్సిపాలిటీ పరిధిలో ఇంజనీరింగ్ కార్మికుల అత్యవసర సేవలైన త్రాగునీరు, విద్యుత్తు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 17 రోజుల సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు రత్నం, నాని, అశోక్, పట్టణ నాయకులు మురళీకృష్ణ, హరిబాబు, సాంబిరెడ్డి, ప్రమీల, నరేష్ పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న నిరసన




తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న టి కృష్ణమోహన్

'కౌలు రైతు' గుర్తింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని కౌలు రైతులకు, దేవాదాయ భూములు సాగు చేస్తున్న పేదలకు కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. చుండూరు తహశీల్దారు నాగరాజుకు కౌలు రైతుల సమస్యలపై మంగళవారం వినతి పత్రం అందించారు. చుండూరులో రీ సర్వే అయినందున కౌలు కార్డులు దరకాస్తు చేస్తుంటే వారం రోజుల నుంచి ఆన్లైన్ అవ్వకపోవడం వల్ల కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో అనేక మంది పేదలు సాగు చేస్తున్న వారికి కౌలు కార్డులు లేనందున విపత్తుల సమయంలో నష్టపరిహారం అందటం లేదని అన్నారు. కౌలు రైతులందరికీ కౌలు కార్డులు ఇప్పించాలని కోరారు. దేవాదాయ భూములు సాగు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు ఇచ్చే విధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కౌలు రైతు నాయకులు కుర్రి వెంకటరెడ్డి ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కరపత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

ప్రజా సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గౌడ్ పాలెంలో ఇంటింటికి వెళ్లి ఏడాదిలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నమోదు చేసుకున్నారు. త్వరితగతిన పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తెలుగుదేశం మండల విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ పాల్గొన్నారు.

చీరాల : మండలంలోని పిట్టువారిపాలెంలో శాసన సభ్యులు కొండయ్య ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఒకేసారి పెన్సన్ రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచి ఇస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత గ్యాసు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆగష్టు 15నుండి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని 2వ వార్డు శ్రీనివాసనగర్‌లో పర్యటించారు. ఆయన వెంట యువ నాయకులు గౌరీ అమర్‌నాద్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

వైఎస్ఆర్‌కు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

డాక్టర్ వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి గంటా అంజిబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి మంగళవారం నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ఆర్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దోనెపూడి దేవరాజు, కాంగ్రెస్ నాయకులు బక్కా రోశయ్య, ఎస్‌విఆర్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం-ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు ఒంగోలు ఒకటో బ్యాచ్, 50 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఒంగోలు తహశీల్దార్ మధుసూదనరావు, ఒంగోలు రూరల్ తహశీల్దార్ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఉత్తర్వులిచ్చారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. జర్నలిస్ట్ కుటుంబాల పిల్లలకు అండగా నిలచిన కలెక్టర్ నిర్ణయం పై జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.


దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయించొద్దు..

ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ సూచనల మేరకు బాపట్ల జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.ఈ తనిఖీలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారిపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే సమయంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అంబటి ఖశ్వికి ఎస్పి అభినందనలు

నోబెల్ వరల్డ్ రికార్డ్స్‌లో 17 నెలల చిన్నారికి స్థానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న ఒంగోలు నగరానికి చెందిన 17 నెలల చిన్నారి అంబటి ఖశ్విని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందించారు. ఒంగోలు నగరం సత్యనారాయణపురంకి చెందిన చిన్నారి అంబటి ఖశ్వి ఒక సంవత్సరం ఐదు నెలల (17 నెలలు) వయస్సులోనే 24 వేర్వేరు విభాగాలలో 650 కి పైగా ఇంగ్లీష్ పదాలను మాట్లాడి "నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" లో స్థానం దక్కించుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అంబటి ఖశ్వి ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున ఖశ్వి భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఎస్‌పి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాప తల్లిదండ్రులు సాయికుమార్, ప్రణతి, తాతయ్య, నానమ్మలు శివాజీ గణేష్, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.


అంబటి ఖశ్విని అభినందిస్తున్న ఎస్పీ దామోదర్

డివిజన్ల సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని డివిజన్ల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు నగరం 7, 8 డివిజన్లలో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 7వ డివిజన్‌కు చేరుకున్న దామచర్ల జనార్ధనరావుకు డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దామచర్లకు మహిళలు హారతులిచ్చి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆయా డివిజన్లలోని ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ధన్, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, మాజీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

- ఒంగోలు నగరంలోని 37 వ డివిజన్లో 82వ బూత్‌లో ఉన్న శివాజీ నగర్ 2వ లైన్ లో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ప్రెసిడెంట్ మేడికొండ మోహన్, టీడీపీ లీడర్ రంగ సాయి, డివిజన్ అబ్జర్వర్ తోట నవీన, బూత్ ఇన్చార్జి పువ్వాడ ఉషా రాణి, శిరీష, క్లస్టర్ ఇంచార్జి పాటిబండ వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జ్ కోటి నారాయణ పాల్గొన్నారు.


మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల


37వ డివిజన్‌లో 'సుపరిపాలన'లో టిడిపి నేతలు

అమలు కానీ హామీలిచ్చి

ప్రజలను ముంచారు

వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి


ప్రజాశక్తి-కనిగిరి

చంద్రబాబునాయుడు అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను నట్టేట ముంచారని, ఈ ఏడాది పాలనలో అభివృద్ధిపై ప్రజలకు వివరించడానికంటూ ఎమ్మెల్యేలు 'సుపరిపాలన' అని ప్రజల ఇళ్ల వద్దకు ఏ మొఖం పెట్టుకొని వెళుతున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నియోజకవర్గ స్థాయి వైసిపి శ్రేణులు విస్తృత సాయి సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కీర్తిశేషులు, మాజీ సిఎం వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ: వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా అందించిన సేవలు తెలుగు రాష్ట్రాలకే ఆదర్శం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, ఐ క్యాంపును ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి శాసనసభ్యులు శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఒంగోలు ఇంచార్జి చుండూరి రవి, కఠారి శంకర్‌రావు, ఇమ్రాన్ ఖాన్, నాగరికంటి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.


కనిగిరిలో కేక్ కట్ చేస్తున్న వెంకాయమ్మ, దద్దాల నారాయణ

దర్శి: వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముత్తినేని సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కెవి.రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


ఒంగోలులో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న బూచేపల్లి

ఇష్టానుసారం మాట్లాడితే సహించం..

మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

కూటమి పాలనలో మహిళలను ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని రాష్ట్ర మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేని జగన్ దగ్గర పనిచేసిన వైసీపీ నేతలకు ఇంతకంటే గొప్ప సంస్కారం ఎలా ఉంటుందిలే అని ఎద్దేవా చేశారు.

పిఎసి సమావేశంలో పాల్గొన్న 'మాగుంట'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


సమావేశంలో మాగుంట

ప్రజా పద్దుల కమిటీ(పిఎసి) సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఢిల్లీలోని పార్లమెంట్ హాలులో ప్రజా పద్దుల కమిటీ (పిఎసి) చైర్మన్ కెసి వేణుగోపాల్ అధ్యక్షతన " ప్రజా మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా వినియోగాలపై రుసుములు, సుంకాలు, వినియోగదారుల ఛార్జీలు వంటి వాటిపై విధింపు నియంత్రణ" అనే అంశంపై సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు.

10న ఎంపీ మాగుంట పర్యటన

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 10న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 10.30 గంటలకు కనిగిరి మండలం, కంచర్లవారిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి పాల్గొంటారు. 11.30 గంటలకు కనిగిరి పట్టణం 19 వ వార్డు, తక్కెళ్ళపాడు ఎస్‌సి కాలనీలో జరిగే "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు దర్శి నియోజకవర్గంలో జరిగే 'సుపరిపాలన-తొలి అడుగు" కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలసి పాల్గొంటారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్ బకాయిలు రూ 6400 తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు లోని మిరియాలపాలెం అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నాయకులు ఫణి రాజు, మరియా బాబు, మధు, హుస్సేన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునఃప్రారంభించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


లోకేష్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను పునః ప్రారంభించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఏసి నేతలు కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కాంట్రాక్ట్ లెక్చరర్ల జెఏసి నాయకులు కుమ్మరకుంట సురేష్, కల్లూరి శ్రీనివాస్ కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఏసి రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో-చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎడిఎకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

రైతు సేవా కేంద్రాన్ని తరలించొద్దు

ప్రజాశక్తి - వేటపాలెం

వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న చల్లారెడ్డిపాలెం1 రైతు సేవ కేంద్రాన్ని తరలించవద్దని ఎడిఎ టి రత్నకుమారికి రైతులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పంచాయితీల రేషనలైజేషన్‌లో భాగంగా రైతు సేవ కేంద్రాన్ని తరలించొద్దని కోరారు. గ్రామంలో 1500 మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఎడిఎ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఒ ఎం సరిత పాల్గొన్నారు.



కంప్యూటర్లు బహుకరిస్తున్న రోటరీ సభ్యులు

పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెంలోని నాగుబడి రంగయ్య, అచమ్మ బదిరుల పాటశాల విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం రూ.24 వేల విలువైన రెండు కంప్యూటర్లు రోటరీ సభ్యులు మంగళవారం బహుకరించారు. రోటరీ సభ్యులు కొమ్మాలపాటి దన్విన్ 9వ జన్మదినం సందర్భంగా రోటరీ అధ్యక్షులు తొకల కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పంబి సదానందరెడ్డి, నాగబైరు శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖరరావు, నాగుబడి సుబ్బారావు, కోడూరి సుబ్రహ్మణ్యా చారి, కొల్లా సుబ్బారావు, కారుమూడి సుబ్బారెడ్డి, దన్విన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. హెచ్ఎం ఉమాదేవి దాతల సహకారంతో పాటశాల అభివృద్ధిలో నడుస్తున్నదని తెలపారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న కోన రఘుపతి

వైసీపీ నాయకుల రక్తదానం

ప్రజాశక్తి - బాపట్ల

డాక్టర్ వైఎస్సార్ జయంతిని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి పర్యవేక్షణలోవైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి, వైసిపి అభిమానులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. తొలుత పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి పథకాలను గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ బాటలోనే జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ చెంచయ్య, జిల్లా కార్యదర్శి డి జయభారతరెడ్డి, కాగిత సుధీర్ బాబు, కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ హరిబాబు, జోగి రాజా పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు రైతులు సన్నద్ధం కావాలి



ఐలవరం రైతులతో మాట్లాడుతున్న ఎఒ బ్రహ్మారెడ్డి



మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్‌బాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎఒ బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నందున రైతులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతీ రైతు విత్తన శుద్ధి చేసిన, సర్టిఫై చేయబడిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పారు. విత్తనాలు కొన్న రశీదును ఖచ్చితంగా భద్రపర్చుకోవాలని తెలిపారు. ప్రతీ ఒక్క కౌలు రైతు తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఓలు కె లక్ష్మీ ప్రసన్న, వివిఎలు రమేష్, రజినీ పాల్గొన్నారు.

బాపట్ల : ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని ఎడిఎ కె ధనరాజ్ రైతులకు సూచించారు. మండలంలోని కంకటపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ కె శారద, వివిఎ విజయశ్రీ పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని పమిడిపాడు, ప్రసంగలపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఒ రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ వాతావరణం ఆధారిత, పంటల దిగు దిగుమతి ఆధారంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు పంట బీమా చేయించుకోవాలని అన్నారు. కౌలు రైతులంతా కౌలు గుర్తింపు కార్డులు పొందాలని తెలిపారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు, గన్నవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ కుమారి రైతులతో మాట్లాడారు. పత్తి రైతులు జూలై 15 లోపు పంట బీమా చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు రంగయ్య చౌదరి, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్, వివిఎలు ఏసుబాబు, హరీష్ పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని గాజులంక, పోతర్లంక గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎఒ నరేంద్రబాబు మాట్లాడుతూ పంటపై ముందుగా రైతులకు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పంటల భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేశారు.

వేమూరు : కౌలు రైతులు సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని ఎఒ ప్రేమ్ సాగర్ తెలిపారు. వేమూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వెద పద్ధతిన సాగు చేసిన రైతులకు భూమిలో తేమ ఉండే విధంగా చూసుకోవాలని, కలుపు నివారణకు పెండిమిథిలిన్ మందులు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.

అమర్తలూరు : మండలంలోని ప్యాపర్రు, బోడపాడు రైతు సేవ కేంద్రం నందు ఎఒ ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్యాపర్రు సర్పంచ్ జి హేమచంద్ర, శ్రీనివాస్, ఎఇఒ బి మణికంఠ, ఎంపిఈఓ లక్ష్మి పాల్గొన్నారు.

అద్దంకి : రైతులు సాగు చేసిన పంటలకు భీమా చేయించుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని వెంకటాపురం, విప్పర్లవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతులు సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని చెప్పారు. ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిఎ సీత, సర్పంచ్ బొనిగల శాంతమ్మ పాల్గొన్నారు.


రెపల్లె : మండలంలోని చోడాయపాలెం, పిరాట్లంక గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ మహేష్ బాబు పంటల భీమా గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో విఆర్ఒలు, ఏఈఓ సుమంత్, వివిఎ లావణ్య పాల్గొన్నారు.

కర్లపాలెం : రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలని ఎఒ సుమంత్ కుమార్ తెలిపారు. మండలంలోని పెదగొల్లపాలెం, తుమ్మలపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ భాగ్యలక్ష్మి, వివిఎ శివ నాగరాజు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పంగులూరు : ఖరీఫ్‌లో వరి పంట సాగు చేసే రైతులు ఆగస్టు 15లోపు పిఎం ఎఫ్‌బివై పథకం ద్వారా పంటల బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎఒ డి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని కళ్ళంవారిపాలెం, బూదవాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయకుడు ఎం అలెగ్జాండర్, నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కె వెంకటకృష్ణ



మాట్లాడుతున్న బాపట్ల ఎడిఎ ధనరాజ్



మాట్లాడుతున్న పంగులూరు ఎఒ డి సుబ్బారెడ్డి

తడి, పొడి చెత్తను వేరు చేసివ్వాలి



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో ప్రతిరోజు గృహాల నుండి సేకరించే చెత్తను ఇక నుండి తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇస్తేనే ఆ చెత్త తీసుకోవాలని కమిషనర్ రఘునాధ రెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. చెత్త సేకరణలపై నోడల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. నిరంతరం వార్డుల్లో పర్యవేక్షణ చేయాలని చెప్పారు. సమావేశంలో డిఈ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, ఆర్ఐ అబ్దుల్ జబ్బార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ పాల్గొన్నారు.

కారంచేడు : డీఎల్‌డీఓ పద్మావతి, ఎంపిడిఓ నేతాజీ, డిప్యూటీ ఎంపీడీఓ కృష్ణ స్వచ్ఛత కార్యక్రమాల అమలును మంగళవారం పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు సందర్శించారు. దాని పనితీరు పరిశీలించారు. ఇంటింటి వ్యర్థ సేకరణలో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని సూచించారు.



చెత్త సంపద కేంద్రాలు పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ

తూర్పు కొప్పెరపాడులో ప్లాంటేషన్ డే

ప్రజాశక్తి - పంగులూరు

ప్లాంటేషన్ డే సందర్భంగా మండలంలోని తూర్పు కొప్పెరపాడులో ఉద్యానవన మొక్కలను ఎంపిడిఒ కె స్వరూప రాణి నాటారు. మండలంలో 8.1 ఎకరాల పనులకు పరిపాలన ఆమోదం తెలిపారు. 5.10 ఎకరాల్లో 1215 మొక్కలు నాటినట్టు ఎపిఒ కె సంతోషం తెలిపారు. కార్యక్రమంలో బత్తుల ధనలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి



తారు లేచిపోయి ప్రమాదకరంగా ఉన్న రహదారి

ప్రమాదకరంగా రహదారి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గుంటూరు, కర్నూలు రహదారిలో కామేపల్లి, వెల్లలచెరువు గ్రామాల మధ్య వేసిన రోడ్డు నాణ్యతా లోపంతో రోడ్డు వేసిన ఏడాదికే పగుళ్లు ఇచ్చి గుంతల మయంగా మారింది. ఈ రహదారి కర్నూలు నుండి రాజధాని అమరావతిని కలుపుతుంది. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారి నిర్మాణ లోపాలపై అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. వేగంగా వచ్చి పోయే వాహనాలు పల్టీలు కొడుతున్నాయి. దీంతో వాహన దారులు మృత్యువాత పడుతున్నారు. రెండు రోజుల క్రితం ఇదే రహదారిపై వెలుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఆ ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ తన ట్రాక్టర్ కిందపడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. రోడ్డు నున్నగా ఉందనుకుని వేగంగా వెళ్లే వాహనాలు ఒక్కసారిగా కనిపించే గుంటల్లో వాహనం నియంత్రించుకోలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుపై ఏర్పడిన డ్యామేజీలను గుర్తించి గుంతలు పూడ్చాలని వాహన దారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వైఎస్.రాజశేఖరరెడ్డికి ఘన నివాళి


కేక్ కటింగ్ చేయిస్తున్న కరణం వేంకటేష్


కేక్ కట్ చేస్తున్న రేపల్లె ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్

ప్రజాశక్తి - చీరాల

పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ వైఎస్ఆర్ చిరస్మరణీయులని వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా గడియార స్థంభం సెంటర్లో నివాళు లర్పించారు. ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్ల పంపిణీ చేశారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. **పర్చూరు :** స్థానిక బొమ్మలు సెంటర్లో డాక్టర్ వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు వైసిపి ఇన్చార్జి గాదె మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కె అప్పారావు, వైస్ ఎంపిపి పాలేరు వీరయ్య, యద్దనపూడి హరిప్రసాద్, ముప్పాళ్ళ రాఘవయ్య, జెట్టి చంద్రం, కొల్లా శ్రీహరి, మాజీ ఎంపీటీసీ తులసి శివనాగేశ్వరరావు, కంచనపల్లి రమేషు, చిన్ని, పూర్ణయ్య, కాలేషా పాల్గొన్నారు. మండలంలోని పర్చూరు, చెరుకూరు, నాగులపాలెం, నూతలపాడు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. **రేపల్లె :** డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వెసీపీ నాయకులు కరేటి శేషగిరిరావు, మేడికొండ అనిల్, చదలవాడ శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, చిత్రాల ఓబేదు, చిమటా బాలాజీ, వీసం నాగలక్ష్మి, యార్లగడ్డ మదన్‌మోహన్, చిమటా బాలాజీ, అబ్దుల్ ఖుద్దూష్, నీలా నాంచారయ్య, షేక్ గౌస్, సజ్జా పద్మావతి, లియాఖత్ భాషా పాల్గొన్నారు. **యద్దనపూడి :** మండలంలోని అనంతవరంలో డాక్టర్ వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. కేక్ కట్ చేసి నివాళి అర్పించారు. వైసిపి కన్వీనర్ రావూరి వేణు బాబు, వార్డు సభ్యులు తిరుపతిసుభాష్, రావి రవిబాబు, నల్లపునేని లక్ష్మీనారాయణ, సురేష్, ప్రకాష్, చిమటవారిపాలెం ఉప సర్పంచ్ చెంచురామయ్య, అనంతవరం మాజీ ఎపీటీసీ పోపూరి వినోద, శ్రీనివాసరావు, కొత్తపల్లి వెంకటరావు, పోపూరి వెంకటరత్తయ్య, పెదవల్లి శ్రీను, బ్రహ్మానాయుడు, వందనం నాగరాజు, అమర్నాథ్, అఖిల్ సుబ్బారావు, బొబ్బేపల్లి శ్రీను పాల్గొన్నారు. **వేమూరు :** చుండూరు మండలం వలివేరులో డాక్టర్ వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాపట్లలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.


బొమ్మలసెంటర్లో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు


కేకు కట్ చేస్తున్న వేమూరు ఇన్‌ఛార్జి అశోక్ బాబు


జవాన్‌కు వీడ్కోలు పలుకుతున్న బంధువులు

జవాన్ మృతికి కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి -నగరం

మండలంలోని చిలకావారిపాలెంకు చెందిన జవాన్ ఉప్పాల రవికుమార్ (24) గన్ మిస్‌ఫైర్ కారణంగా శ్రీనగర్‌లో ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని సొంత గ్రామానికి తీసుకువచ్చి అంతిమ సంస్కారం నిర్వహించారు. జవాన్ మృతితో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతుండగా గ్రామస్థులు 'అమర్‌రహే రవి' అంటూ గగనభేధిన నినాదాలతో వీడ్కోలు పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - రేపల్లె

సికింద్రాబాద్ నుంచి రేపల్లెకు సోమవారం రాత్రి వచ్చే 17645 డెల్టా ఎక్స్‌ప్రెస్ కింద పడి యువకుడు మృతి చెంది ఉండటాన్ని రైల్వే గ్యాంగ్‌మెన్ గమనించి మంగళవారం తమకు సమాచారం ఇచ్చారని జిఆర్‌పి ఎస్ఐ వెంకటాద్రి తెలిపారు. మృతుడు నగరం దూళిపూడి గ్రామానికి చెందిన కొండవీటి మణి (25) గా గుర్తించామని అన్నారు. మృతికి కారణాలు తెలి యాల్సి ఉందన్నారు.

గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక సముద్ర తీరంలో గుర్తు తెలియని మృతదేహం పడి ఉన్నట్లు మెరైన్ పోలీసులు తెలిపారు. సుమారు 60 ఏళ్ల వృద్ధుడు సముద్రం అలల తాకిడికి కొట్టుకొచ్చి ఒడ్డుకు చేరి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డెంగ్యూ నివారణ మసోత్సవాల సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష డెంగ్యూపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వేణుబాబు, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక తయారు చేయండి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి సమావేశం హాలులో పంచాయతీల అభివృద్ధి సూచిక 2.0 వెర్షన్‌పై కార్య దర్శులు, వెల్ఫేర్, డిజిటల్, ఇంజనీరింగ్ సహాయకులు, ఎఎన్‌ఎంలకు శిక్షణ నిర్వహించారు. పంచాయతీల్లో ప్రజా సమస్యలు గుర్తించడంతోపాటు, సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. డిప్యూటీ ఎంపిడిఓ కె సత్యనారాయణ, పిఆర్ ఎఈ శ్రీనివాసరావు, సిడిపిఓ సుభద్ర పాల్గొన్నారు. **అమృతలూరు :** గ్రామాల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపిపి రాపర్ల నరేంద్ర సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కార్యదర్శులు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎంలకు శిక్షణ నిర్వహించారు. ఎంపిడిఓ మారుతి శేషమాంబ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రణాళిక సర్వే తోపాటు ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో యలవర్రు కార్యదర్శి మురళీకృష్ణ, కె వీరేంద్ర, మూల్పూరు డిజిటల్ అసిస్టెంట్ ఎం ఫణి కుమార్ పాల్గొన్నారు. **పంగులూరు :** పంచాయితీ పురోగతి సూచికపై ఎంపిడిఓ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు పి సింగారావు, డిప్యూటీ ఎంపిడిఓ కె సుమంత్ పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఓ ఎస్ వెంకటరమణ సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి డి ఉదయ భాస్కర్, కోనేటిపురం డిజిటల్ అసిస్టెంట్ సునీల్, పిఆర్ ఏఈ రామచంద్రరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ పాల్గొన్నారు. **కర్లపాలెం :** పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిడిఓ ఎ శ్రీనివాసరావు అన్నారు. సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. పంచాయతీల్లో ఈనెల 18న గ్రామ సభ జరుగుతుందని అన్నారు.


షడ్రక్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరంలోని బండ్ల శ్రీమన్నారా యణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాల్లో 2001 - 02లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి భగవాన్ రాజుపాలెంకు చెందిన నూతలపాటి షడ్రక్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మోకాళ్ళ చిప్ప రెండుగా చీలిపోయాయి. తమ తోటి విద్యార్థి షడ్రక్ ఇబ్బంది ల్లో ఉన్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.34వేల నగదు మంగళవారం అతని ఇంటికి వెళ్లి అందజేశారు. చక్రవరం చిన్న, అంజమ్, రాజు, ఓలేటి సత్యనారాయణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.


పోలీసుల అదుపులో పేకాట రాయిళ్లు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని వెలమవారిపాలెంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు ఆకస్మికంగా డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు చేశారు. పేకాడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.25,670 నగదు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ తిరుపతిరావు ప్రత్యేక బృందంతో దాడి చేశారు. వెలమవారిపాలెంలోని తోట ప్రాంతం లో నిర్వహిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.


మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ గువ్వల ఆంజనేయులు

విద్యుత్ అధికారుల ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని వేటపాలెం టౌన్ సెక్షన్ నందు విద్యుత్ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. స్థానిక ఎడిఈ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్ఇ గువ్వల ఆంజనేయులు వివరాలు వెల్లడించారు. దాడుల్లో 78 మందికి రూ.2.45లక్షల అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. 3232 సర్వీసులు తనిఖీ చేసినట్లు తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ డిఈ భాస్కర్, విజిలెన్స్ ఎడి విజయ శ్రీనివాస్, చీరాల ఆపరేషన్ డివిజన్ డిఈ జాన్ థామస్, వేటపాలెం ఎడి పెరుగు శ్రీనివాసరావు, ఎఈ వేదవ్యాస్ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న అద్దంకి ఎంపిడిఓ సింగయ్య

పథకాలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వం అందించే పథకాలను రైతులు వినియోగించు కోవాలని ఎంపిడిఓ బి సింగయ్య అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెంలో ఉపాధిహామీ పథకం ద్వారా వజ్జా ఆంజనేయులు అనే రైతుకు చెందిన పొలంలో సఫోట పండ్ల మొక్కలను ఆయన చేతుల మీదుగా నాటే కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిఓ, ఇసి, టిఏ, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

లిబరేషన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్‌గా దినకర్

ప్రజాశక్తి - బాపట్ల


దినకరన్

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా అత్తులూరి సుభాష్ దినకర్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ఆర్‌కెఆర్ విజయ్ కుమార్ నియామక పత్రం అందజేసి నట్లు దినకర్ విలేకరులకు తెలిపారు. పట్టణంలోని ప్యాడి సన్ పేటకు చెందిన సుభాష్ దినకర్‌ను నియమిస్తు న్నట్లు నియామక పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.


విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న ఎస్ఐ వినోద్ బాబు

సోషల్ మీడియా పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - పంగులూరు

సమాజంలో వస్తున్న అనేక మార్పులు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు అన్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ మీడియా, ర్యాష్ డ్రైవ్, పొగాకు ఉత్పత్తులు వంటి అంశాలపై అవగాహన కలిగించారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక అనర్ధదాయకమైన విషయాల పట్ల విద్యార్థులు ఆకర్షితులు కాకూడదని చెప్పారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, కరిముల్లా, మేక హరిబాబు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రక్షణకే 'సమ్మె'

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్


మజుందార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

దేశ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకే బుధవారం జరుగుతున్న అఖిలభారత సమ్మె అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ మజుందార్ అన్నారు .కార్మిక హక్కులను తిరస్కరించి లేబర్ కోడ్స్ తో కార్మికులను బానిసలుగా చేయటమే కేంద్ర ప్రభుత్వ చర్యని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్లు భాగస్వామ్యం అవుతున్నాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో చట్టాలను అమలు చేయాలన్న నిర్ణయాలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర పోరాటం అవసరం అయితే కార్మికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 9వ తేదీ జరుగుతున్న జాతీయ సమ్మెలో రైల్వే ,రోడ్డు రవాణా, వాడ రేవులు ,విద్యుత్తు, రక్షణ, పోస్టల్, టెలికం, బ్యాంకింగ్, బీమా ,స్కీం వర్కర్లు ,అసంఘటితరంగా కార్మిక వర్గం లక్షలాదిమంది ఈ సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నాయని , బాపట్ల జిల్లాలో కార్మికుల్లో విస్తత ప్రచారం నిర్వహించామని జిల్లాలో 25 మండలాల్లో పెద్ద ఎత్తున కార్మికులు సమ్మె చేసి వీధుల్లోకి రాబోతున్నారని అన్నారు .దీనికి రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు కూడా మద్దతు తెలియజేస్తాయని గ్రామీణ ప్రాంతంలో రైతాంగం ఈ సమ్మెకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయబోతున్నాయని అన్నారు. మన రాష్ట్రంలో కూడా ఈ లేబర్ కోడ్స్ అమలు లో భాగంగా ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు మార్చటం, రాత్రిపూట మహిళలు పనిచేయడానికి అనుమతించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కార్మిక వర్గం తో ఎటువంటి చర్చలు జరపకుండా ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున ఉద్యోగులు కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

సమ్మె డిమాండ్స్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలి. కనీస వేతనాన్ని రూ 26వేలు గా నిర్ణయించాలి .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఈ డిమాండ్స్ పై సమ్మె జరగబోతుందని దీన్ని జయప్రదం చేయాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలుకు చర్యలు

- సాంకేతిక సమస్యల పరిష్కారంపై దృష్టి
- అధికారులకు ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశం


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజలకు రెవెన్యూ సేవలతో పాటు లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడంలో జాప్యం లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలలో లబ్ధిదారులను గుర్తించటం, ఈ – కెవైసీ పూర్తి చేయటం, ఆర్థిక ప్రయోజనం లభించడంలో సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే సత్వర పరిష్కారంపై దష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ దిశగా సచివాలయ సిబ్బంది పనితీరును సమగ్రంగా పర్యవేక్షించాలని మండల స్థాయి అధికారులకు ఆయన సూచించారు. ఆరేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు మంజూరు చేయడంలోనూ జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చిన్నారులకు ఆధార్ కార్డుల జారీ ప్రక్రియను నేరుగా ముఖ్యమంత్రి ప్రత్యేక దష్టి సారించి పర్యవేక్షిస్తున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ గుర్తు చేశారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులలో కేవలం మరో 1400 పెండింగులో ఉన్నాయని, వీటిని కూడా త్వరగా క్లియర్ చేయాలన్నారు. జూలై నెలలో ఇప్పటివరకు 85 శాతం రేషన్ సరుకులను షాపుల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. వచ్చే నెలలో ఐదు రోజుల్లోనే పూర్తిస్థాయిలో రేషన్ సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. గడువు వరకు వేచి చూడకుండా ఈ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. రెవిన్యూ సేవలలో ఆన్‌లైన్ సబ్ డివిజన్ , ట్రాన్సాక్షన్ మ్యూటేషన్, కరెక్షన్ మ్యుటేషన్ కూడా సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సిసిఆర్‌సి కార్డుల జారీని వేగవంతం చేయాలని చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు మొదటి వారంలో గహప్రవేశాల కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుండటంతో జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆదేశించారు. మెటీరియల్, బిల్లుల చెల్లింపు విషయంలో సమస్యలు లేవని ఎంపిడిఒలు, హౌసింగ్ ఏఈఈలు ప్రత్యేక దష్టిసారించి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల మొబిలైజేషన్, వ్యవసాయ అనుబంధ పనుల పై ప్రత్యేక దష్టి సారించాలని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్ తవ్వకాలపై దష్టి సారించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రోజువారీ సగటు వేతనం రూ. 251 గా ఉందని, కనీసం రూ.275 కు తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ చేస్తున్నందున ప్రజల్లో సంతప్తిస్థాయి కనీసం 80 శాతానికి తగ్గకుండా చూడాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువు ప్రకారం గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల శుభ్రం, క్లోరినేషన్ చేయించాలన్నారు. ఫ్రైడే – డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సిఈఓ బి. చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, డ్వామా పీడీ జి. జోసఫ్ కుమార్, డిఎస్ఓ ఎస్.పద్మశ్రీ, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులకు భరోసాగా ప్రభుత్వం


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముత్తుముల

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. గిద్దలూరు మండలం తాళ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఆధ్వర్యంలో మంగళవారం పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొని రైతు పొలంలో జామ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యాన వన పంటలు పండించే రైతులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసాగా ఉంటుందన్నారు. జామ, మామిడి పండ్ల మొక్కలు రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందచేసి సహకారం అందిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ఎంపిడిఒ రమణారెడ్డి, హార్టికల్చర్ అధికారులు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వర్షాకాలంలో సీజనల్ అంటు వ్యాధులు, జ్వరాలు ప్రభలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి సిఎస్ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో అధికంగా జ్వరాల కేసులు నమోదైతే ఆ ప్రాంతాలలో తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. దిగువ ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైరల్ ఫీవర్ వచ్చే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అనుబంధ శాఖలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. డెంగ్యూ చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే పరిసర ప్రాంతాలలో అత్యవసరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. వైరల్ ఫీవర్స్ కేసులు నమోదైతే అత్యవసరంగా సమీప ప్రాంతాలన్నీ పరిశుభ్రం చేయాలన్నారు. వ్యాధులు ప్రభలకుండా నివారించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. సాధారణం కంటే జ్వరాల కేసులు ఏ ప్రాంతంలోనైనా అధికమైతే వెంటనే సమాచారం పంపాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన ఔషధాలను నిల్వ చేసుకోవాలన్నారు. ఔషధాల కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కాల్వల పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు, గహాల మధ్య నీరు నిల్వ ఉంటే దోమలు వద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నిర్లిప్తంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. భూమిలో కుళ్ళిపోయే స్వభావం ఉన్న వ్యర్థాలను పచ్చ కుండీలు, ప్లాస్టిక్ తదితరమైన వ్యర్థ పదార్థాలను ఎరుపు చెత్తకుండిలో వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వల నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నింపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయంపై

పోలీసుల ప్రత్యేక డ్రైవ్


ఓ దుకాణంలో తనిఖీలు చేస్తున్న టూటౌన్ సిఐ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును కాపాడే దిశగా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి పాఠశాలలు, కళాశాలలు (ఇంజినీరింగ్ కాలేజీలు) పరిసరాలలో గంజాయి మరియు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం, నిల్వ, రవాణాపై సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం ప్రకారం మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా అనుమానిత కిరాణా షాపులు, బడ్డీ కొట్లు, కిళ్లీ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలతో పాటు విద్యార్థులకు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర వ్యాపార కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మరియు గంజాయి ఉచ్చు నుండి యువతను రక్షించడం మనందరి సామాజిక బాధ్యత. పాఠశాలలు, కళాశాలల పరిసరాలను ఈ చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచటం, విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం మనందరి బాధ్యతన్నారు. యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికీ కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలపై దృష్టి పెట్టి వారికి సరైన మార్గదర్శనం ఇవ్వాలని, మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు వెంటనే తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ, జిల్లాను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.